
## శ్రీ ఉమామహేశ్వర ప్రత్యేక పూజలో డీసీపీ

**జనగామ, మే 04 (క్విక్ టుడే న్యూస్):**



జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ కాలనీలో ఉన్న శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో వైశాఖ బహుళ తదియ సోమవారం సందర్భంగా విశేష అభిషేక పూజలు, అర్చనలు ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా డీసీపీ రాజా మహేంద్ర నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు అయ్యగారు సాంబమూర్తి



శర్మ డీసీపీ కి ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు కాచం నర్సింగారావు, ప్రభాకర్ రావు, చుంచు శ్రీకాంత్, నిఖిల్, విజయ, అక్షయ,సాయి,విఘ్నేష్, రష్మిక, ఈశాన్విత తదితరులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

## సారపాక ఐ టి సి కార్మికుల రిలే నిరాహార దీక్షలు..

### మద్దతు తెలిపిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



**అక్షర కలం/ పినపాక.**

బూర్గంపాడు మండలం సారపాక ఐటీసీ భద్రాచలం యూనిట్‌లో 13వ వేతన ఒప్పందంలోని పెండింగ్ అంశాలను తక్షణమే పరిష్క రించడంతో పాటు,14వ వేతన ఒప్పందాన్ని కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జే ఏ సి)తో జరిపించాలని కోరుతూ, నిర్వహించిన రిలే నిరాహార దీక్షకు పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికుల న్యాయమైన డిమాండ్లకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొంటూ, సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల ఐక్యతతోనే హక్కులు సాధ్యమవుతాయని సూచిస్తూ, శాంతియుత మార్గంలో పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు,కార్మికులు,జిల్లా ముఖ్య నాయకులు,సర్పంచులు, ఉప సర్పంచులు,వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాధించిన లగిశెట్టి స్వస్థికను అభినందించిన ఎమ్మెల్యే



**జనగామ, మే 04 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు నందుగల సెయింట్ మేరీస్ హై స్కూల్ పది ఫలితాల్లో విజయ దుందుభి మ్రోగించింది . లగిశెట్టి స్వస్థిక 589 మార్కులతో జనగామ జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాధించింది . మరో విద్యార్థిని తొడుసు తేజస్విని 581 మార్కులతో జనగామ జిల్లా టాపర్ల జాబితాలో నిలిచింది . ఈ సందర్భంగా జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జిల్లా టాపర్స్ గా నిలిచిన విద్యార్థినులను ఈ ప్రతిష్టాత్మక విజయానికి కారణమైన కరస్పాండెంట్ తుమ్మ శ్రీలత రెడ్డి , ప్రిన్సిపల్ జైమోన్ థామస్ ను ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు . ఈ ప్రత్యేక విజయోత్సవ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంగరాజు ప్రసాద్ , జైపాల్ రెడ్డి, రాజిరెడ్డి, క్రాంతి, నరేష్, పేరెంట్స్ లగిశెట్టి శ్రీనివాస్ , తొడుసు రత్నాకర్ పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**వేములపల్లి,మే 4(క్విక్ టుడే )**



రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం వేములపల్లి మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రాణాలికలో భాగంగ రైతు వారోత్సవాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు చూపిన ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తూ ప్రతి రైతు వ్యవసాయం లాభసాటిగా మార్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన మరుసటి రోజు నుండి రాష్ట్రంలో రైతులు వ్యవసాయాన్ని ఒక పండుగ లెక్క నిర్వహించుకుంటున్నారని పార్టీ అధికారంలో వచ్చిన రోజు నుండి రైతులకు రుణమాఫీ, రైసు భరోసా, సన్న వడ్లకు 500 బోనస్ ఇవ్వడం ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను తీసుకొని రైతుల మొహంలో చిరునవ్వును కురిపిస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో కిషోర్ నాయక్, డిప్యూటీ తాసిల్దార్ కోటేశ్వరి, ఎంపీఓ లలిత, ఏఈఓ నితిన్ నాయక్, రమేష్, స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రవణ్ కుమార్, స్థానిక సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్, పిల్లల సందీప్, ఉపేంద్ర, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలికాంతరెడ్డి, పిఎసిఎస్ తాజా మాజీ చైర్మన్ జడ రాములు యాదవ్, రైతులు, వివిధ రాజకీయా నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

### కేరళంలో కాంగ్రెస్ విజయం

# సందర్భంగా డీసీసీ కార్యాలయంలో ఘన సంబరాలు





**జనగామ, మే 04 (క్విక్ టుడే న్యూస్):**

కేరళం లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాన్ని పురస్కరించుకుని జనగామ డీసీసీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు స్వీట్లు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, ప్రజా అనుకూల విధానాలను అమలు చేయడంలో ముందుంటుందని ఆమె తెలిపారు. కేరళ ప్రజలు చూపిన ఈ తీర్పు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని, నూతన శక్తిని ఇచ్చిందని అన్నారు. ఈ విజయంతో కాంగ్రెస్ కార్యకర్తల్లో ఆత్మవిశ్వాసం మరింత పెరిగిందని, రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా పార్టీని మరింత



బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) లో తాజాగా నియమితులైన ఉపాధ్యక్షులు కొత్త కరుణాకర్ రెడ్డి ,ఉడత రవి యాదవ్, నూకల బాల్ రెడ్డి,కీసర దిలీప్ రెడ్డి,

ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల సిద్దారెడ్డి, ఎండి అన్వర్,కోశాధికారి సరభూ మధు, కార్యదర్శులు జొన్నగాని కిష్టయ్య, అర్జుల సుధాకర్ రెడ్డి ,లింగాల రాజేందర్ రెడ్డి ఈ రోజు డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్ ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గనిపాక మహేందర్,నిమ్మతి మహేందర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బుస్సా అంజయ్య, చింతకింది మల్లేష్,జనగామ పట్టణ బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు పిట్టల సతీష్, మోటే శ్రీనివాస్, ఆకుల లక్ష్మయ్య, మల్లేష్,గాలి కృష్ణ, మహబూబ్, గొట్టె రాజశేఖర్,గోపగోని నరేష్,నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో సమానత్వం సాధించాలి

### - విశాల ఫెర్రర్

**ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో, మే 4, (క్విక్ టుడే న్యూస్) :**



మహిళలు ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాల్లో సమానత్వం సాధించాలని ఆర్డిటి మహిళా విభాగపు డైరెక్టర్ విశాల ఫెర్రర్ పేర్కొన్నారు. ముదిగుబ్బలో ఆర్డిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న అనంతలక్ష్మి మహిళా సహాయక సహకార పొదుపు మరియు పరపతి సంఘం లిమిటెడ్ ను సోమవారం విశాల ఫెర్రర్ ప్రారంభించారు. అనంతరం వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇంతవరకు సత్య సాయి, అనంతపురం ఉమ్మడి జిల్లాలో మొత్తం ముదిగుబ్బ బ్యాంకుతో కలిపి 27 బ్యాంకులను ప్రారంభించినట్లు సుమారు రూ.60 కోట్లు పెట్టుబడి తో మహిళా బ్యాంకులు బాగా లాభాలు గడిస్తూ ముందుకు వెళుతున్నట్లు చెప్పారు . మహిళలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెంది సమాజంలో కుటుంబంలో సమానత్వాన్ని సాధించి విలువ గౌరవాన్ని పెంపొందించుకోవాలని, మహిళలు కుటుంబ అభివృద్ధిలో ఎంతో కీలకమని తెలియజేశారు. ముదిగుబ్బ మహిళా బ్యాంకును సుమారు రూ. 70 లక్షల వాటా ధనముతో బ్యాంకును ప్రార ంభించుకున్నందుకు సంఘ సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు. ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని , తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించి ప్రతి ఒక్కరు అనంతలక్ష్మి మహిళా కోఆపరేటివ్ బ్యాంకు అభివృద్ధి దోహదపడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ డైరెక్టర్ హనుమంతప్ప ఏటియల్ కృష్ణ, అకౌంటెంట్ వెంకటేష్, కౌన్సిలర్ పర్వీన్, సి ఓ లు రమణప్ప, కీర్తి, శ్రీరాములు మరియు వివిధ గ్రామాల నుండి 1000 మంది మహిళలు పాల్గొనడం జరిగింది . సమావేశం అనంతరం సాంస్కృతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

# జనగామ పట్టణంలో బీజేపీ నాయకుల సంబరాలు

**జనగామ, మే 04 (క్విక్ టుడే న్యూస్):**



బెంగాల్ అస్సాం రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ విజయం సాధించిన సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే వేది సుభాష్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కూడా భారతీయ జనతా పార్టీ తప్పక అధికారం చేపడుతుందని అన్నారు భారతీయ జనతా పార్టీకి బలమైన నాయకత్వం ఉన్నందున ప్రజలు భారతీయ జనతా పార్టీ పైన విశ్వాసంతో తెలంగాణలో అధికారం ఖాయం అని అన్నారు ప్రధాని నరేంద్ర మోడీ పేద వర్గాలకు అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు దేశంలో కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లినాయి ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీని రాహుల్ గాంధీని ప్రజలు చీదరించుకుంటున్నారు అని అన్నారు తప్పకుండా తెలంగాణలో భారతీయ జనతా పార్టీ దే అధికారం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆరుట్ల దశమంతరెడ్డి ఉడుగుల రమేష్ సరికొండ విద్యాసాగర్ రెడ్డి లేగ రామ్మోహన్ రెడ్డి తోకల ఉమారాణి ఐలోని అంజిరెడ్డి భాగాల నవీన్ రెడ్డి పట్టణ అధ్యక్షులు బొమ్మ కంటి అనిల్ పెద్దోజు జగదీష్ గంటే ఉపేందర్ శశిధర్ గంధం రాములు దూసరి శివకృష్ణ తుడుముల అనిల్ శివ మొదలవారు పాల్గొన్నారు.

# శ్రీ సాయి బాలాజీ దంత వైద్యశాలలో తనిఖీలు

### - వైద్యుడు గైర్హాజరవడంతో నోటీస్ జారీ

**ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో, మే 4, (క్విక్ టుడే న్యూస్) :**




మండల కేంద్రంలోని శ్రీ సాయి బాలాజీ దంత వైద్యశాలలో సోమవారం తహసీల్దార్ మహేశ్వరరెడ్డి, ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ శ్వేతా, అధికారుల బృందం తనిఖీలు నిర్వహించారు. ఇటీవల డీఎంహెచ్ఓ వైద్యశాలను తనిఖీ చేసిన సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా పలు అంశాలు ఆమె దృష్టికి వచ్చాయి. ఈ విషయమై మండల అధికారులు సోమవారం తిరిగి కనికే చేయగా సంబంధిత అర్హత కలిగిన వైద్యుడు ఆసుపత్రిలో గైర్హాజరుగా ఉన్నట్లు గుర్తించారు. అవసరమైన ధృవపత్రాలు, రిజిస్ట్రేషన్ వివరాలు పరిశీలించిన అనంతరం ఆసుపత్రిలో నియమ నిబంధనలు పాటించలేదని నోటీసులు అంటించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవలు అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ వ్యవహారంపై తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు వారు తెలిపారు.

